గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.నూతి రామమోహన రావు మరియు

గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.బి.శివ శంకర రావు

సి. ఎం. ఎ. నెం.79/ 2016

తీర్పు:

(గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. నూతి రామ మోహన రావు గారిచే వెలువరించబడెను)

ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, కడప వారు ఐ.ఎ సంఖ్య.3086/2015 లో ఎ.ఓ.పి.సంఖ్య.358/2015ను తిరస్కరించుచూ, జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా సివిల్ మిస్లేనియస్ అప్పీలును దాఖలు చేసిరి.

2. సుధీర్ఘ సమయము వరకు న్యాయవాది శ్రీ.డి.కోదండ రామి రెడ్డి గారి వాదనలు మేము విన్నాము.పిటిషనర్ కేసులో మాకు సానుభూతి ఉన్నప్పటికీ, దీనిలో కోరిన ఉపశమనమును మంజూరు చేయుటకు అది దోహద దారి కాదు.

3. ఏ స్థలములో పిటిషనర్ కొంత నిర్మాణము చేసినట్లు కనిపించుచున్నదో అట్టి నిర్మాణము నేషనల్ హైవే-18 రోడ్డును విస్తరించుటకు అడ్డంకిగా ఉన్నదని గుర్తించిరి. పిటిషనర్ 60,00,000/-( అరవై లక్షల రూపాయలు మాత్రమే) నష్ట పరిహారముగా కోరినప్పటికే, కలెక్టర్ 12,00,000/-( పన్నెండు  లక్షల రూపాయలు మాత్రమే)లను మంజూరు చేసిరి.అందువలననే ఎ.ఓ.పి. సంఖ్య.358/2015ను దాఖలు చేసిరి.

4. పిటిషనర్ నిర్మించిన కట్టడముల యొక్క విలువను సరిగా తెలుసుకోకుండా, వాటిని కూల గొట్టిన, లేక నెల మట్టము చేసిన యెడల, అప్పీలుదారుడు కోరిన క్లెయిమ్ ను పరిశీలించుటకు అవకాశముండదని అప్పీలు దారుని తరపు న్యాయవాది ప్రధానమైన అభ్యంతరమును పేర్కొనెను.

5. విద్యావంతుడైన న్యాయవాది గారు ప్రస్తావించిన సమస్యకు ఈ విధంగా పరిష్కరించవచ్చుననిమా ఉద్దేశము ఒక కమిషన్ వారు స్ట్రక్చరల్ ఇంజనీరుగా/ వెల్యుయరుగా

అనుమతి పొందిన వారు అట్టి నిర్మాణములను పరిశీలించి, దానిని ఫోటోలు మరియు వీడియోలు తీసిన తరువాత కాలములో దానిని పరిశీలించుటకు భద్ర పరచవలెను.అప్పీలు దారుడు దిగువ కోర్టు వారిని, ఒక స్వచ్ఛంద వెల్యూయర్ యొక్క నియామకమును ఇప్పించవలెనని కొరవచ్చును.

అందువలన, రోడ్డు విస్తరణ ప్రాజెక్టు కు అడ్డంకిగా ఉన్న పిటిషనర్ యొక్క కట్టడమును,తనిఖీ చేయుటకు పిటిషనర్ తగిన చర్యలను తీసుకొనుటకు మాత్రము వెసులుబాటు కల్పించబడును, మరియు ఆమె కోరుకున్నట్లు ఏమైనా విలువైన వస్తువులుంటే ఆమెకు తిరిగి ఇవ్వబడును. మరియు ఈ రోజు నుండి ఒక వారము రోజుల వరకు అనగా, 25-02-2016వ తేది వరకు కట్టడములను పడగొట్టరాదు. జిల్లా జడ్జి గారిచ్చిన కారణములను మేము ఆమెదించుచున్నాము. కావున, పైన తెలిపినది మినహా, అప్పీల్ లోని ఉత్తర్వులు కొనసాగును.

పై పరిశీలనలతో, సివిల్ మిస్ లేనియస్ అప్పీల్ పరిష్కరించబడెను.అప్పీల్ లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి కూడా ముగించబడెను.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి నూతి రామమోహన రావు

న్యాయమూర్తి డాక్టర్ బి.శివ శంకర రావు

తేదీ.18.02.2016

ఎన్ బి: సిసి రేపు నాటికి